## పిన్నేపల్లిలో తాగునీటి సదుపాయాల మెరుగుదలకు చర్యలు



యాడికి, ఫిబ్రవరి 22 (అనంత ప్రభ)

తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు యాడికి మండలం పిన్నేపల్లి గ్రామంలో తాగునీటి సదుపాయాల మెరుగుదలకు చర్యలు చేపట్టారు. మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ ఎస్సీ కాలనీ ఆర్డీటీ రూముల వద్ద వీధి కొళాయిలు ఏర్పాటు చేసే పనులను ప్రారంభించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో తాగునీటి కొరతను దృష్టిలో ఉంచుకుని ఈ పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. వీధి కొళాయిలు ఏర్పాటు కావడంతో స్థానికులకు తాగునీరు సులభంగా అందుబాటులోకి రానుంది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డికి, మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లాని సూర్యనారాయణ, వంకం నాగరాజు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మంగళగిరిలో చేనేత గర్జన ర్యాలీ




యాడికి, ఫిబ్రవరి 22 (అనంత ప్రభ )

చేనేత సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం మంగళగిరిలో నిర్వహించిన చేనేత గర్జన ర్యాలీలో భారీగా చేనేత కార్మికులు పాల్గొన్నారు. చేనేత సమస్యలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. ప్రతి చేనేత కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత కరెంట్, నేతన్న నేస్తం పథకం ద్వారా రూ.25,000 సహాయం, సహకార సంఘాల బకాయిలు రూ.205 కోట్లు చెల్లింపు, 45 ఏళ్లు నిండిన వారికి రూ.6,000 పెన్షన్ ఇవ్వాలని కోరారు. చేనేత శాఖ మంత్రిగా చేనేత కులాలకు చెందిన వ్యక్తిని నియమించాలని, చేనేతపై జీఎస్టీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. అనంతపురం జిల్లా నుంచి చేనేత నాయకులు నీలూరు లక్ష్మయ్య, పామిశెట్టి గోవింద్, నేసే మధు, తరిమెల నాగేంద్రతో పాటు ఉరవకొండ, యాడికి, క్రిష్టిపాడు ప్రాంతాల కార్మికులు పాల్గొన్నారు

## విద్యార్థి చదువుకు చేయూతగా నిలిచిన శ్రీనివాస్ యాదవ్ దంపతులు



యాడికి, ఫిబ్రవరి 22 (అనంత ప్రభ)

గుత్తి గేట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో కంప్యూటర్ సైన్స్ (ఏఐ) మొదటి సంవత్సరం చదువుతున్న యాడికి మండలము రాయలచెరువు గ్రామానికి చెందిన చైతన్య కుమార్‌కు కాలేజీ ఫీజు కోసం ఏపీటీఎఫ రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాస్ యాదవ్, పార్వతి దంపతులు ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక ఇబ్బందులతో చదువు మానేయాల్సిన పరిస్థితిలో ఉన్న విద్యార్థి తన గురువు పార్వతిను సంప్రదించగా, ఆమె అన్న కుమారుడు కనుగొండ్ల హేమంత్ కుమార్ రూ.10,000, ఆయన స్నేహితుడు హర్షవర్ధన్ రెడ్డి రూ.5,000 మొత్తం రూ.15,000 సహాయం పంపారు. ఇందులో రూ.10,000ను ఫీజు కోసం చెల్లించి, మిగిలిన మొత్తాన్ని చదువు ఖర్చులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ని కష్టాలు వచ్చినా చదువు ఆపవద్దు అంటూ దంపతులు విద్యార్థికి భరోసా ఇచ్చారు

## సోధనపల్లి నుండి 10 గ్యాస్ట్రోఎంటెరిటిస్ కేసులు




శింగనమల, ఫిబ్రవరి 22 (అనంత ప్రభ)

సోధనపల్లి నుండి 10 గ్యాస్ట్రోఎంటెరిటిస్ కేసులు వచ్చాయని తెలియజేయడానికి ఇది ఫుడ్ పాయిజనింగ్ వల్ల కావచ్చు. అందరు రోగులు సురక్షితంగా మరియు స్థిరంగా ఉన్నారు మరియు సి హెచ్ సి సింగనమలలో చికిత్స పొందుతున్నారు .ఎమ్మెల్యే శ్రీ బండారు శ్రావణి శ్రీ ఎప్పటికప్పుడు రోగుల పరిస్థితి గురించి వైద్య అధికారి డాక్టర్ కె రోహినాథ్‌తో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు మరియు రోగులకు త్వరగా కోలుకోవడానికి మెరుగైన చికిత్స అందించాలని కోరారు.




## వెన్నపూస కుటుంబ వివాహ వేడుకకు హాజరైన వైసీపీ నాయకులు





యాడికి, ఫిబ్రవరి 22 (అనంత ప్రభ )

మాజీ జెడ్పిటిసి, వైయస్సార్‌సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ వెన్నపూస వెంకటరామిరెడ్డి కుమారుడు కరుణాకర్ రెడ్డి వివాహ వేడుక గుత్తిలోని స్పందన ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది .ఈ వివాహ వేడుకలో నూతన వధూవరులు కరుణాకర్ రెడ్డి చరిత దంపతులను వైసీపీ నాయకులు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైయస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, గుంతకల్ మాజీ ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి మరియు యాడికి మండల వైసీపీ సీనియర్ నాయకుడు బాల రమేష్ బాబు, యాడికి వైసిపి మండల కన్వీనర్ ఎం సంజీవ రాయుడు, తలారి నాగేష్ ముఖ్య అతిథులుగా హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో వేళ్ళబోయిన వెంకటేష్, పేరం చలపతిరెడ్డి, కలమడి రామ్మూర్తి తదితర ప్రముఖులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు

## నేడు శ్రీ వల్లీ దేవసేన సమేత కళ్యాణ మహోత్సవం

ఆత్మకూరు, ఫిబ్రవరి 22 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం పంపనూరు గ్రామంలో వెలసినటువంటి ప్రసిద్ధి చెందిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి సోమవారం,23-2-2026 పాల్గుణమాస శుద్ద " షష్ఠి " పురస్కరించుకుని ఉదయం 10:00 గంటలకు శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల కళ్యాణమహోత్సవం నిర్వహించబడును . అలాగే ఉదయం 09:30 గంటలకు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పాలాభిషేకం, పంచామృత అభిషేకం నిర్వహించబడును . పాలాభిషేకం టికెట్ -100 -00 , కల్యాణోత్సవం టికెట్ -600-00 . సమయానికి ముందే సేవాటికెట్లు పొందవలెనని కోరుచున్నాము .



కళ్యాణోత్సవము నందు పాల్గొను భక్తులు తప్పనిసరిగా సాంప్రదాయ వస్త్రాలు ధరించి పాల్గొనవలెను,భక్తాదులు పై కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలై కార్య నిర్వహణ అధికారి బి బాబు, ఆలయ కమిటీ చైర్మన్ వేణుగోపాల రెడ్డి,ఆలయ పాలకమండలి సభ్యులు తెలియజేశారు

## కూడేరు సింగల్ విండో ప్రెసిడెంట్ కి ఘన సన్మానం

కూడేరు, ఫిబ్రవరి 22 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని సహకార వ్యవసాయ పరపతి సంఘం (సొసైటీ) అధ్యక్షులు రామగౌని జయప్రకాష్ గౌడ్ ని తెదేపా అధిష్టానం మండల సొసైటీ అధ్యక్షులుగా నియమించడంతో ఆదివారం రోజున తెలుగుదేశం నాయకులు సొసైటీ అధ్యక్షునికి శాలువా కప్పి, పూలహారాలతో కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కూడేరు సొసైటీ సహకార సంఘం అధ్యక్షులు జయప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ నా మీద ఉన్నటువంటి నమ్మకంతో నాకు ఈ పదవిని ఒప్పజెప్పిన రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు , రాష్ట్ర తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు కు జిల్లా ప్రధాన కార్యదర్శి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నాకు ఒప్ప



జెప్పినటువంటి ఈ పదవి బాధ్యత ను సక్రమంగా నిర్వర్తిస్తానని ఎటువంటి తప్పిదాలకు చోటు లేకుండా అర్హత మేరకు న్యాయం చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్ల సంఘం అధ్యక్షులు పూజారి రాజు, మాజీ డీలర్ల సంఘం అధ్యక్షులు చంద్రన్న, ఇప్పేరు డీలర్ శివ, జయపురం పరంధామ, బోయ సంగప్ప, కూడేరు డీలర్ ఎర్రిస్వామి, ఎంఎం హల్లి జి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## చలో మంగళగిరి చేనేత గర్జన లో కతం తొక్కిన చేనేతలు

శింగనమల, ఫిబ్రవరి 22 (అనంత ప్రభ)

చేనేత సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు మంగళగిరిలో జరిగిన చేనేత ర్యాలీలో భారీగా చేనేత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు మరియు పలువురు చేనేత నాయకులు మాట్లాడుతూ చేనేత సమస్యలపై పలు డిమాండ్లు చేశారు 200 యూనిట్లు ఉచిత కరెంటు నేతన్న నేస్తం పథకం ద్వారా 25000. ప్రతి చేనేత కుటుంబానికి అమలు చేయాలని మరియు చేనేత సహకార సంఘాలకి 205 కోట్లు బకాయిలను వెంటనే చెల్లించాలని 45 సంవత్సరాలు నిండిన ప్రతి చేనేత కార్మికుడికి 6000 పెన్షన్ ఇవ్వాలని చేనేత జౌళి శాఖ మంత్రి పదవి చేనేత కులాలకు ఇవ్వాలని చేనేత పై విధించిన జీఎస్టీని రద్దు చేయాలి ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగింది మరియు ఇది ఆరంభమే చేనేత సమస్యలపై




పరిష్కారం ప్రభుత్వం చూపకపోతే ఇకనుంచి రోడ్లపై కి కూడా వచ్చేకి వెనకాడమని హెచ్చరించడం జరిగింది


చలో మంగళగిరి చేనేత కార్యక్రమానికి అనంతపురం జిల్లా నుంచి చేనేత నాయకులు గౌరవ అధ్యక్షుడు నీలూరు లక్ష్మయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పాంశెట్టి గోవింద్ సింగనమల మండల చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి నేసే మధ మరియు తరిమెల నాగేంద్ర ఉరవకొండ యాడికి క్రిష్టిపాడు చేనేత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## మధు హాస్పిటల్‌లో డా. మనోజ్ రెడ్డి చాకచక్యంతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డ బాలుడు

ఆదోని , ఫిబ్రవరి 22 (అనంత ప్రభ)

ఆడుకుంటూ పొరపాటున తాళం చెవిని మింగిన ఓ బాలుడు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు వెంటనే బాలుడిని మధు హాస్పిటల్‌కు తరలించగా, డా. మనోజ్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య బృందం పరీక్షలు నిర్వహించింది.

ఎక్స్‌రేలో బాలుడి శ్వాసనాళం వద్ద తాళం చెవి చిక్కుకుపోయినట్లు గుర్తించిన వైద్యులు అత్యంత నైపుణ్యంతో చికిత్స చేసి సురక్షితంగా బయటకు తీశారు. డా. మనోజ్ రెడ్డి చూపిన చాకచక్యంతో పెద్ద ప్రమాదం తప్పిందని కుటుంబ సభ్యులు తెలిపారు.



'ప్రస్తుతం బాలుడి ఆరోగ్యం స్థిరంగా ఉందని, చిన్నపిల్లలు ఆడుకునే సమయంలో ప్రమాదకర వస్తువులు వారి చేతికి అందకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచించారు

## నూతన గృహ ప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



రాప్తాడు, ఫిబ్రవరి 22 (అనంత ప్రభ)

రాప్తాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వైసిపి సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పావగడ లోనే నాగలమడక మండలం పెండ్లిజీవి గ్రామానికి చెందిన క్రిష్ణా రెడ్డి నూతన గృహ ప్రారంభోత్సవంలో పాల్గొని దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమానికి రాప్తాడు నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మరియు పావగడ మాజీ ఎమ్మెల్యే తిమ్మరాయప్ప హాజరయ్యారు

## పాపంపల్లి లో సి సి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



ఆత్మకూరు, ఫిబ్రవరి 22 (అనంత ప్రభ)

రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం ముట్టాల గ్రామపంచాయతీ పాపంపల్లి గ్రామం నందు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు ఇచ్చిన హామీ మేరకు 50 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డును మంజూరు చేయగా ఆదివారం రోజున మండల కన్వీనర్ ఆధ్వర్యంలో గ్రామ నాయకుల ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాసులు, సొసైటీ డైరెక్టర్ వెంకట్రామిరెడ్డి, సీనియర్ నాయకులు పాపం పల్లి శ్రీనివాస్ రెడ్డి, నాగేష్ రెడ్డి, బోయ వెంకటేశులు,కుల్లాయిరెడ్డి, గంగాధర్ రెడ్డి,వెంకటేశులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు హాజరై భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు నాయకులు పరిటాల సునీతమ్మ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కూడేరు లో పలు వివాహాల కు హాజరైన యువనేత ప్రణయ్ రెడ్డి



కూడేరు, ఫిబ్రవరి 22 (అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గం లోనే కూడేరు మండలంలో ఆదివారం రోజు జరిగిన పలు వివాహా వేడుకలకు వైసీపీ యువనేత ప్రణయ్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు

## కస్తూర్బా గాంధీ కి నివాళులర్పించిన ప్రిన్సిపల్ లీమరోస్



ఆత్మకూరు, ఫిబ్రవరి 22 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ లీమరోస్ ఆదివారం రోజున భారత స్వాతంత్ర సమరయోధురాలు, కస్తూర్బా గాంధీ కి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లీమారోస్ మాట్లాడుతూ భారత స్వాతంత్రం సమరంలో మహా శక్తికి ప్రతీకగా నిలిచిన మహనీయురాలు కస్తూర్బా గాంధీని స్మరించుకుంటూ కస్తూర్బా గాంధీ స్వాతంత్ర ఉద్యమంలో ఎన్ని కష్టాలు ఎదురైనా వెనకడుగు వేయకుండా ధైర్యంగా నిలిచి సత్యం, సేవ,సహనం లాంటి విలువలతో కూడిన మహనీయురాలు ను స్మరించుకుంటూ గ్రామీణ ప్రాంతాల బాలికల చదువు కోసం ప్రభుత్వం కస్తూర్బా గాంధీ పాఠశాలను ఏర్పాటు చేసిందని వేలాదిమంది నిరుపేద బాలికలకు ఉచిత విద్య , భద్రత మంచి భవిష్యత్తును అందిస్తుందని చదువు క్రమశిక్షణ సేవాభావంతో మనం సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని కోరుకుంటూ కేజీబీవీ ప్రిన్సిపాల్ లీమరోస్ కస్తూర్బా గాంధీ కి ఘన నివాళులర్పించారు



